మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | గురువారం | 25-09-2025 | సంపుటి : 14 | సంచిక :110 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Thursday | 25-09-2025 | Volume :14 | Issue:110 | Pages:8 | Cost : 3 |


**విలేకరులు కావలెను**

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

## అందరూ అలాగే అనుకోవడంతో
## కేసీఆర్ సీఎం కాలేకపోయారు: కేటీఆర్



హైదరాబాద్, సెప్టెంబర్ 24 (నమస్తే హైదరాబాద్) తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారం చేజిక్కించుకోకపోవడంపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల సమయంలో తెలంగాణ ప్రజలంతా స్థానికంగా ఉన్న తమ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఓడిపోయినా.. కేసీఆర్ మాత్రం మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని అనుకున్నారని తెలిపారు. అయితే, అందరూ అలాగే అనుకోవడంతో కేసీఆర్ సీఎం కాలేకపోయారని కేటీఆర్ చెప్పుకొచ్చారు. బంగారుపల్లెంలో పెట్టి ఇచ్చిన తెలంగాణను కాంగ్రెస్ నేతలు ఆగమాగం చేశారని మండిపడ్డారు. కాగా, ఇవాళ(బుధవారం) కరీంనగర్ కు చెందిన ప్రముఖ డాక్టర్ దంపతులు రోహిత్ రెడ్డి, గౌతమి రెడ్డిని కేటీఆర్ సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. హైదరాబాద్ లోని తెలంగాణ భవన్లో వారిద్దరికీ గులాబీ కండువా కప్పి పార్టీలో చేర్చుకున్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. 'కరీంనగర్ లో ఒక్క బడి తేలేదు.. కనీసం గుడి కూడా తేలేదు. అయినా కరీంనగర్ వాళ్లు బీజేపీకే ఓటు వేస్తున్నారు. బీజేపీ మోసం రాముడికి కూడా అర్థం అయింది. అందుకే అయోధ్యలో బీజేపీని ఓడగొట్టారు. కానీ కరీంనగర్ లో మాత్రం బీజేపీనే గెలిపిస్తున్నారు' అని కేటీఆర్ అన్నారు. అవసరం లేకున్నా వేసిన

2లో

# అన్నింటిలో విఫలం

## కాంగ్రెస్‌పై బీజేపీ స్టేట్ చీఫ్ ఆగ్రహం



హైదరాబాద్, సెప్టెంబర్ 24 (నమస్తే హైదరాబాద్) బీజేపీ రాష్ట్ర పదాధికారుల సమావేశం ఈరోజు (బుధవారం) జరిగింది. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పదాధికారులకు రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు నియామక పత్రాలు అందజేశారు. అనంతరం రామచందర్ రావు మాట్లాడుతూ.. గత పదేళ్లలో ఇప్పటి వరకు ఒరిగింది ఏమి లేదని విమర్శించారు. ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు చెప్పిన డిక్లరేషన్లు అమలు చేయడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించారని వ్యాఖ్యలు చేశారు. గ్రూప్ వన్ పోస్టులను కనీసం భర్తీ చేయలేకపోతుందని.. ఈ ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేసిందని దుయ్యబట్టారు. ఎంబీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని నిధులు ఇచ్చిందని ప్రశ్నించారు.మోదీ ప్రభుత్వం విశ్వకర్మ పథకం కింద ఆదుకుంటోందని తెలిపారు. 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చి ఎన్నికలు నిర్వహించాలని.. ఇందుకు ప్రత్యేక జివో ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని వ్యాఖ్యానించారు. 'జీఎస్టీ మేం తెచ్చాం.. తగ్గించాం'రామచందర్ వెల్లడించారు. ప్రపంచం మొత్తం ఆర్థిక సంక్షోభంలో ఉన్నా.. దేశంలో పన్నులు తగ్గించిన ఘనత మోదీది అని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం కనీసం ఆరోగ్య శ్రీ పథకం నిధులు ఇవ్వలేకపోతోందన్నారు.యూరియా బ్లాక్ మార్కెట్ చేస్తున్నారని... యూరియా కొరతకు కారణం కాంగ్రెస్ పాలన వైఫల్యమంటూ వ్యాఖ్యలు చేశారు. కమిషన్ల కోసం, కాంట్రాక్టర్ల కోసమే తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తోందని విమర్శించారు. తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ పాలన చూశారని.... కాంగ్రెస్ పాలన చూశారని.. ఒక్కసారి బీజేపీని ఆశీర్వదించాలని కోరారు. రాష్ట్ర పదాధికారులకు రామచందర్ రావు సూచనలు

'హైదరాబాద్ వదిలేద్దాం.. గ్రామాలకు వెళదాం. కేంద్ర పథకాలను ప్రజలకు వివరిద్దాం. తెలంగాణకు ఇప్పటి వరకు 12 లక్షల కోట్ల రూపాయల నిధులను ఇచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వ పాలన వైఫల్యాలను, తప్పిదాలను ప్రజల్లోకి తీసుకువెళ్దాం. జూబ్లీహిల్స్ ఎన్నికలలో విజయం కోసం కష్టపడి పనిచేద్దాం. జూబ్లీహిల్స్, లోకల్ బాడీ ఎన్నికల్లో బీజేపీకి మంచి ఫలితాలు వస్తాయి' అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు ధీమా వ్యక్తం చేశారు.

# రేవంత్ సర్కార్ అదిరిపోయే నిర్ణయం..



హైదరాబాద్, సెప్టెంబర్ 24 (నమస్తే హైదరాబాద్)ఉద్యోగులకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఉద్యోగుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే దిశగా రేవంత్ సర్కార్ అడుగులు వేస్తోంది. దేశంలోనే అత్యుత్తమ ప్రమాద, ఆరోగ్య బీమా సౌకర్యాలను ఉద్యోగులకు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ పథకంలో భాగంగా ఉద్యోగులకు రూ. 1.25 కోట్ల నుంచి రూ. 1.50 కోట్ల వరకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించే అంశంపై రాష్ట్ర ఆర్థిక శాఖ వివిధ బ్యాంకులతో చర్చలు జరుపుతోంది.

సింగరేణి సంస్థ స్ఫూర్తితో..

ఈ వినూత్న పథకానికి సింగరేణి సంస్థే ప్రేరణ అని చెప్పొచ్చు. సింగరేణిలో ఉద్యోగులు, కార్మికులు ప్రమాదంలో మరణిస్తే వారి కుటుంబానికి రూ. 1 కోటి బీమా లభిస్తుంది. ఈ పథకం స్ఫూర్తితోనే ఇప్పుడు ప్రభుత్వం కూడా రాష్ట్ర ఉద్యోగులకు మరింత మెరుగైన బీమా సదుపాయాలను కల్పించేందుకు సిద్ధమవుతోంది. సింగరేణి స్ఫూర్తితోనే కేంద్ర బొగ్గు శాఖ కూడా కోల్ ఇండియాలో ఇలాంటి పథకాన్ని అమలు చేసేందుకు సిద్ధమైంది.

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కంటే మెరుగ్గా..

ప్రస్తుతం ఎస్‌బీఐలో శాలరీ అకౌంట్ ఉన్న కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రమాద మరణం సంభవిస్తే రూ. 1 కోటి బీమా లభిస్తుంది. విమాన ప్రమాదంలో మరణిస్తే రూ. 1.60 కోట్లు, రూపే డెబిట్ కార్డు ఉంటే అదనంగా మరో రూ. 1 కోటి చెల్లిస్తారు. అలాగే శాశ్వత వైకల్యానికి రూ. 1 కోటి, సహజ మరణానికి రూ. 10 లక్షల బీమా అందుతుంది. ఈ క్రమంలో రాష్ట్ర ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కంటే మెరుగైన ప్రయోజనాలు అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా మాట్లాడుతూ.. కొన్ని బ్యాంకులు ఇప్పటికే అనేక రాయితీలు ఇచ్చేందుకు అంగీకరించాయని.. ఇంకా ఎక్కువ బీమా కల్పించేందుకు చర్చలు కొనసాగిస్తున్నామని తెలిపారు. ఈ పథకం అమలైతే తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాలకు ఒక పెద్ద ఆర్థిక భరోసా దక్కనుంది.

ఆరోగ్య బీమా ఎంతంటే..?

ప్రమాద బీమాతో పాటు గరిష్ఠంగా రూ. 30 లక్షల వరకు ఆరోగ్య బీమా కల్పించేందుకు కూడా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోంది. దీనికోసం ఉద్యోగులు నెలకు సుమారు రూ. 2,495 ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది. ఈ పథకంలో సంవత్సరానికి ఒకసారి ఉచిత ఆరోగ్య పరీక్షల సదుపాయం కూడా ఉంటుంది. ఈ పథకం అమలులోకి వస్తే దేశంలోనే అత్యుత్తమ ప్రమాద, ఆరోగ్య బీమా సౌకర్యాలు కలిగిన ప్రభుత్వ ఉద్యోగులుగా తెలంగాణ ఉద్యోగులు నిలుస్తారు.

# కాళేశ్వరం నివేదిక..

## హైకోర్టుకు వెళ్లిన ఐఏఎస్ స్మితా సబర్వాల్!

హైదరాబాద్, సెప్టెంబర్ 24 (నమస్తే హైదరాబాద్) కాళేశ్వరం అంశంపై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను సవాల్ చేస్తూ ఐఏఎస్ ఆఫీసర్ స్మితా సభర్వాల్ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. నోటీసుల జారీ, వాంగ్మూలం నమోదు చేసిన విధానాన్ని సవాల్ చేసిన ఆమె.. ఆ నివేదికను కొట్టివేయాలని కోరుతూ పిటిషన్ వేశారు. నివేదిక ఆధారంగా తనపై తదుపరి చర్యలు చేపట్టకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని పిటిషన్‌లో కోరినట్లు తెలుస్తోంది.

కాగా ఇప్పటికే ఈ వ్యవహారంలో ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి, నీటిపారుదల శాఖ మాజీ ముఖ్య కార్యదర్శి ఎస్కే జోషీ హైకోర్టును

2లో



# కృష్ణా జలాల్లో 70 శాతం వాటా ఇవ్వాల్సిందే!

**నదీ జలాల్లో తెలంగాణ హక్కుల కోసం రాజీలేని పోరాటం చేస్తాం**

**పక్క రాష్ట్రాల్లో ఏ పార్టీ అధికారంలో ఉన్నా.. చుక్క నీటిని వదులుకోం**

**ఆల్మట్టి ఎత్తు పెంపు సరికాదు.. సుప్రీంలో గట్టి వాదనలు వినిపిస్తాం**

**మీడియాతో మంత్రి ఉత్తమ్**



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24 (నమస్తే హైదరాబాద్) కృష్ణా జలాల్లో తెలంగాణకు 70 శాతం వాటా దక్కాల్సిందేనని రాష్ట్ర నీటి పారుదలశాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కృష్ణా-గోదావరి జలాల్లో హక్కులపై పోరాటంలో రాజీ పడే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. మంగళవారం ఢిల్లీలో కృష్ణా ట్రైబ్యునల్ విచారణలో భాగంగా తెలంగాణ తరఫున వాదనలు వినిపించారు. అనంతరం ఉత్తమ్ మీడియాతో మాట్లాడారు. విచారణ తుది దశకు చేరుకుందని, ఫిబ్రవరి నుంచి తెలంగాణ వాదనలు వినిపిస్తోందని చెప్పారు. సెక్షన్-3 రిఫరెన్స్ కింద విచారణ జరుగుతోందని, తెలంగాణ

2లో

# రాష్ట్రంలోకి 3,745 కోట్ల పెట్టుబడులు

**మూడు కంపెనీలకు ఆమోదం**

**1,518 మందికి ఉపాధి, ఉద్యోగావకాశాలు**

**పండ్ల సాగు రైతులకు ప్రోత్సాహం : డిప్యూటీ సీఎం భట్టి**

హైదరాబాద్, సెప్టెంబర్ 24 (నమస్తే హైదరాబాద్) రాష్ట్రంలో మరో మూడు భారీ కంపెనీలు రూ.3,745 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నాయని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. వీటి ద్వారా 1,518 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలగనున్నాయని వివరించారు. ఈమేరకు ఆ మూడు కంపెనీల పెట్టుబడులకు క్యాబినెట్ సబ్‌కమిటీ ఆమోదం తెలిపిందన్నారు. పరిశ్రమల ప్రోత్సాహక క్యాబినెట్ సబ్‌కమిటీ సమావేశం మంగళవారం సచివాలయంలో జరిగింది. కమిటీ సభ్యులైన మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ..

2లో



# 3వరోజు అన్నపూర్ణేశ్వరి మాత ప్రత్యేక పూజలో పాల్గొన్న బోయపల్లి కొండల్ రెడ్డి



**పోచారం సెప్టెంబర్ 24 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడ పరిధి ఆర్ జీకే కాలనీలో ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో దేవీ నవరాత్రుల సందర్భంగా నెలకొల్పిన దుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన పోచారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకులు సామల బుచ్చిరెడ్డి అబ్బావతిని నరసింహ పోచారం మున్సిపాలిటీ సీనియర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా పోచారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి మాట్లాడుతూ మూడవరోజు అన్నపూర్ణాదేవి రూపంలో ఉన్న అమ్మవారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గామాత నవరాత్రుల ఉత్సవాలు కమిటీ సభ్యుల నేతృత్వంలో పూజా కార్యక్రమాలు కన్నుల పండుగగా అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు ఈ దేవీ నవరాత్రుల ఉత్సవాలు భక్తులు కాలనీవాసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అత్యంత భక్తిశ్రద్ధలతో దుర్గామాతను పూజించుకుని అమ్మవారి దీవెనలు పొందాలని ప్రజలంతా సుభిక్షంగా ఆరోగ్యంగా సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని మనస్ఫూర్తిగా కోరుకున్నారని ఆయన అన్నారు ఈ ప్రత్యేక పూజా కార్యక్రమంలో పోచారం మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆదర్శ యూత్ అధ్యక్షుడు శివ చౌదరి కమిటీ సభ్యులు వరికుప్పల బాబురావు బోధ సురేష్ నాగరాజుగౌడ్ శివకుమార్ నాయక్ శ్రీను యాదవ్ ఆర్య రాజు శ్రీధర్ రెడ్డి హేండిగా మధు అనిల్ వ్యాధి ముదిరాజ్ సతీష్ మధు జలంధర్ సతీష్ కిరణ్ రెడ్డి దుర్గా పటేల్ సాయి చందు అమీర్ వినయ్ శివ గౌడ్ శ్రావణ్ పయ్యావుల సతీష్ తిరుమలేష్ బ్లిస్లరి ప్రసాద్ రఘు రాహుల్ రమ్మీ సాంబ సోను విజయ వర్మ వంశీ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా మండలి బిల్డింగ్ ప్రారంభించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు.





**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి)** : బుధవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి తో కలిసి బాలానగర్ డివిజన్ పరిధి దిల్ కుష్ నగర్ లో మహిళా మండలి బిల్డింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ గత పదేళ్ల బిఆర్ఎస్ పార్టీ పరిపాలనలో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించుకున్నామని, దశాబ్దలకాలంగా కలగానే మిగిలిపోయిన దిల్ కుష్ నగర్ వాసుల అభివృద్ధి కార్యక్రమాలు ప్రధానంగా మెయిన్ రోడ్డు నిర్మాణం, అంతర్గత సిసి రోడ్లు, డ్రైనేజ్, మంచినీరు వంటి మౌలిక సదుపాయాలను పూర్తి చేసుకోగలిగామని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా ముందుకు పడటం లేదని,ప్రజలు ఇప్పటికే కేసీఆర్ పరిపాలన గుర్తు చేసుకుంటూ తిరిగి మళ్ళీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి జరుగుతుందని ఉద్దేశంతో ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు, కాలనీ అసోసియేషన్ సభ్యులు మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్ జి కె దుర్గామాత ప్రత్యేక పూజలో పాల్గొన్న సామల సందీప్ రెడ్డి



**పోచారం సెప్టెంబర్ 24 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, పోచారం మున్సిపాలిటీ ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గామాత నవరాత్రుల ఉత్సవాలు భాగంగా మూడవరోజు అన్నపూర్ణేశ్వరి మాతగా అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు అమ్మవారి ప్రత్యేక పూజా కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సామల సందీప్ రెడ్డి పాల్గొని దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవీ నవరాత్రులలో భాగంగా ఆదర్శ యూత్ నెలకొల్పిన దుర్గామాతను దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని అమ్మవారి కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ఆ అన్నపూర్ణేశ్వరి మాతను కోరుకున్నానని ఆయన అన్నారు. ఈ ప్రత్యేక పూజ కార్యక్రమంలో పోచారం మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఆదర్శ యూత్ అధ్యక్షులు శివ చౌదరి కమిటీ సభ్యులు వరికుప్పల బాబురావు బోధస్ సురేష్ నాగరాజ్ గౌడ్ శివకుమార్ నాయక్ శ్రీను యాదవ్ ఆర్య రాజు శ్రీధర్ రెడ్డి హేండిగా మధు అనిల్ యాది ముదిరాజ్ సతీష్ మధు జలంధర్ సతీష్ కిరణ్ రెడ్డి దుర్గా పటేల్ సాయి చందు అమీర్ వినయ్ శివ గౌడ్ శ్రావణ్ పయ్యావుల సతీష్ తిరుమలేష్ బ్లేస్లరీ ప్రసాద్ రఘు రాహుల్ రమ్మీ సాంబ సోను విజయవర్మ వంశీలతోపాటు కాలనీవాసులు భక్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ సిల్క్ ఇండియా బట్టల షాపు ప్రారంభించిన జనసేన నాయకులు





**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి ):** కే పి హెచ్ బి కాలనీ 1వ రోడ్డులో శ్రీ సిల్క్ ఇండియా బట్టల దుకాణం ప్రారంభోత్సవ కార్యక్రమమునకు యాజమాన్యం రాజు, రవీంద్ర, మల్లికార్జున ,ఆహ్వానంమేరకు ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమకుమార్ పాల్గొని రిబ్బన్ కట్ చేసి దుకాణాన్ని ప్రారంభించారు. అనంతరం దుకాణ యాజమాన్యం ప్రేమ కుమార్ ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన నాయకులు కొల్లా శంకర్ ,కలిగినీడి ప్రసాద్ ,పులగం సుబ్బు , తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సోదరీమణులతో బిఆర్ఎస్ పార్టీ బతుకమ్మ సంబరాలకు భారీగా బయలుదేరిన కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్

**ఉప్పల్, సెప్టెంబర్ 24 ( నమస్తే హైదరాబాద్):**బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ తెలంగాణ కేసరి పిలుపు మేరకు పీపుల్స్ ప్లాజా, నెక్లెస్ రోడ్డు లో జరిగే బతుకమ్మ సంబరాలకు చిలుకా నగర్ మహిళా సోదరీమణులతో కార్పొరేటర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ బయలుదేరి వెళ్లి సంబరాల్లో పాల్గొన్నారు.మాజీ మంత్రి, సిరిసిల్ల శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు, ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు బుధవారం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న బతుకమ్మ సంబురాలు కార్యక్రమానికి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మహిళా సోదరీమణులతో భారీ ర్యాలీగా వెళ్లి సంబరాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక పండుగ బతుకమ్మ అని, యావత్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జరుపుకునే పండగ




బతుకమ్మ పండగని, దేశ విదేశాలకు ఈ పండుగ గొప్పతనాన్ని చాటి చెప్పిన ఘనత కేసీఆర్ గారిదేనని గుర్తు చేశారు. దేశ విదేశాల్లో కూడా బతుకమ్మ పండుగను ఎంతో గొప్పగా జరుపుకుంటున్నారని గుర్తు చేశారు కార్యక్రమంలో డివిజన్ బిఆర్ఎస్ పార్టీ



మహిళ నాయకురాలు పెద్దఎత్తున మహిళా సోదరిమణులు పాల్గొన్నారు.

# దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్



**వేడిపల్లి, సెప్టెంబర్ 24 (నమస్తే హైదరాబాద్)**దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ సాయి నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్లో ప్రతిష్టించిన దుర్గాదేవి అమ్మవారు 2వ రోజుశ్రీ గాయత్రి దేవి అలంకరణలో ఉన్న అమ్మవారిని దర్శించుకున్న మాజీ కార్పొరేటర్ దొంతిరి హరీశంకర్ రెడ్డి
అమ్మవారి పూజ కార్యక్రమంలో లక్ష్మి నరేందర్ గారికి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం
మండపం దగ్గర అన్నప్రసాద వితరణ కార్యక్రమన్ని ప్రారంభించారు.
ఈ పూజ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు,25వ డివిజన్ కాలనీ ల అధ్యక్ష కార్యదర్శులు కాలనీ వాసులు పెద్దలు మహిళలు తదితరులు పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.



# పదవ తరగతి ఒరిజినల్ సర్టిఫికెట్లు దొరికిన వాళ్ళు ఫోన్ చేయగలరు



**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్ )** హైదరాబాద్ ఉప్పల్ నివాసం ఉంటున్న పెరికేటి నవీన బుధవారం హైదరాబాద్ నుండి బస్సులో దేవరుప్పుల మండలం సీతారాంపురం గ్రామానికి వస్తుండగా మార్గమధ్యలో పదవ తరగతి ఒరిజినల్ సర్టిఫికెట్లు పోవడం జరిగింది ఇట్టి సర్టిఫికెట్లు దొరికిన వాళ్ళు సెల్ 7995944783 నెంబర్ కు ఫోన్ చేయగలరని ఆమె తల్లిదండ్రులు విన్నవించుకున్నారు.

## మావిడాల సోమయ్యకు ఘనంగా నివాళు లర్పించిన డి.కొత్తపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ



**నాగారం నమస్తే హైదరాబాద్: (సెప్టెంబర్ 24)** మండల పరిధిలోని ఢీ.కొత్తపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మావిడాల సోమయ్య అనారోగ్యంతో మరణించగా డీకొత్తపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గైగుల్ల లింగయ్య ఆధ్వర్యంలో మృతుని భౌతిక కాయానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు అనంతరం కుటుంబ సభ్యులకు పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు గైగుల్ల నాగయ్య దేవరకొండ మల్లయ్య లింగాల అంజయ్య కూతాటి ఉప్పలయ్య వంగూరి రాములు గైగుల్ల మల్లయ్య మోదాల రామ్మూర్తి మోదాల రవి కొండ వెంకన్న కొడిమల వెంకన్న నాతి వెంకన్న దదోలు మహేష్ అనంతజు రవి రావుల లింగయ్య దేవరకొండ కిరణ్ నర్సింగ రమేష్ గైగుల్ల లింగయ్య తదితరులు ఉన్నారు.

## ఆవేలీ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్

**ధర్మసాగర్ ,సెప్టెంబర్ 24 (నమస్తే హైదరాబాద్ )** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం దేవునూర్ గ్రామంలో ఆవేలీ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా గ్రామంలో దసరా దీపావళి సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేయడం జరిగింది క్రికెట్ టోర్నమెంట్ మొదటి బహుమతిగా పదివేల రూపాయలు రెండవ బహుమతిగా 5000 రూపాయలు ఇవ్వడం జరుగుతుంది అని ట్రస్టు ద్వారా తెలియజేశారు

గ్రామంలో ఉన్న మూడు టీంలు ఆర్ ఆర్ ఆర్ యూత్ , రాక్ స్టార్ యూత్ , అంబేద్కర్ యూత్ యువకులు అందరూ కలిసి ట్రస్ట్ వారికి ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో దేవనూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాన్కటి తిరుపతి మండల ప్రధాన కార్యదర్శి ఎండి యాకుబ్ పాషా యూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొని టాస్ వేసి క్రికెట్ టోర్నమెంట్ నీ ప్రారంభించారు

## గర్భిణీ స్త్రీలు పిల్లలలో పోషకాహార లోపం, రక్తహీనతను తగ్గించడమే పోషణ్ అభియాన్ లక్ష్యం



**నాగారం, నమస్తే హైదరాబాద్: (సెప్టెంబర్ 24)** గర్భిణీ స్త్రీలు పిల్లలలో పోషకాహార లోపం, రక్తహీనతను తగ్గించడమే పోషణ్ అభియాన్ లక్ష్యం అని ప్రభుత్వం అందించే పౌష్టిక ఆహారాన్ని గర్భిణీలు సద్వినియోగం చేసుకోవాలని అంగన్వాడీ సూపర్వైజర్ ప్రమీల అన్నారు.బుధవారం మండల పరిధిలోని ఫణిగిరి అంగన్వాడీ కేంద్రం లో పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలు పౌష్టిక ఆహారాన్ని తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఆర్బిఎస్కె డాక్టర్లు గౌతమ్ స్పందన పల్లె దవాఖానా డాక్టర్ సరస్వతి ఏఎన్ఎం కళ్యాణి అంగన్వాడీ టీచర్స్ వై.వసంత ఎం.కవిత పి.రజిత జె.కవిత తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుడికి రావలసిన గ్రాడ్యుయేట్ డబ్బులు ఇప్పించిన బి ఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు




నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):యాదాద్రి భువనగిరి జిల్లాలోని చౌటుప్పల్ ఇండస్ట్రీ ఏరియాలో సిరిని ఫార్మా కెమికల్స్ లిమిటెడ్ కంపెనీలో గోపి బాబు అనే కార్మికుడు గత ఏడు సంవత్సరాల నుంచి పనిచేసేవారు, కొన్ని అని వార్య కారణాలవల్ల సిరి ఫార్మా కెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో పని మానేయడం జరిగింది. గోపి బాబు అనే కార్మికుడికి గ్రాడ్యుయేట్ డబ్బులు 1,05,000/-వేలు అక్షరాల ఒక్క లక్ష అయిదు వేల రూపాయలు రావాల్సి ఉండగా అవి ఇవ్వకపోవడంతో పలుమార్లు కంపెనీ యజమాన్యాన్ని అడిగినా గోపి బాబు పట్ల నిర్లక్ష్యం వహిస్తూ తనను ఏదో రకంగా కంపెనీ యజమాన్యం పట్టించుకోవడం లేదు అని, గ్రాడ్యుయేట్ డబ్బులు అడిగి విసుగు చెందిన కార్మికుడు గోపి బాబు తనకు ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే కార్మికులకు న్యాయం చేస్తారని తోటి కార్మిక మిత్రుల ద్వారా తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన ఆఫీస్ వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు.వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన కంపెనీ వద్దకు బయలుదేరి కంపెనీ యజమాన్యంతో పలుమార్లు చర్చించి కార్మికుడికి గోపి బాబుకు రావలసిన గ్రాడ్యుయేట్ డబ్బులు ఒక్క లక్ష అయిదు వేల రూపాయలు ఇప్పించడం జరిగింది. కార్మికుడు గోపి బాబు, మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోండి



**యాదాద్రి జిల్లా, ఆత్మకూరు (ఎం) సెప్టెంబర్ 24(నమస్తే హైదరాబాద్):**మండలం లో ని శివాజీ యువజన మండలి ఆధ్వర్యంలో 27 వ తేదీ శనివారం రోజున సంధ్య మల్టీ స్పెషాలిటీ మరియు డెంటల్ హాస్పిటల్ మరియు బైవేల్ రేడిమిస్ పి వి టి ఎల్ డి గ్యాంప్ బోర్నవే సహకారం తో ఉచిత దంత మరియు రక్త పరీక్షల శిబిరాన్ని స్థానిక గ్రామ పంచాయతీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేస్తున్నట్లు శివాజీ యువజన మండలి అధ్యక్షుడు మజ్జిగ నరేష్ తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరం లో ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు

## ప్రధాని పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు





నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి): భారత ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదినం సందర్భంగా సేవపక్షం కార్యక్రమంలో భాగంగా బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు వినోద్ కుమార్ గౌడ్ అధ్యక్షతన డివిజన్ పరిధిలోని ఎల్.ఐ.జి కాలనీలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజు సందర్భంగా సేవా పక్షం లో భాగంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించడం మనందరి సామాజిక బాధ్యత. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చు. ప్రధాని ఎల్లప్పుడూ ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తున్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ ఆయన కల, ఆ కలను సాకారం చేయడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి అన్నారు.

అదేవిధంగా ఆయన ప్రజలందరినీ పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండాలని, స్వచ్ఛమైన కాలనీలు, పట్టణాలు, గ్రామాల నిర్మాణం కోసం సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ జిల్లా నాయకులు తోట రమేష్ జనరల్ సెక్రటరీ %ఽ% సేవ పక్షం కన్వీనర్ ఆకుల రామ్ , జనరల్ సెక్రటరీ గోపి ,కో -కన్వీనర్లు వెంకటరమణ సూరిబాబు, ప్రేమ్ కుమార్, సీతారాం, కిరణ్, కళ్యాణ్%ఽ% మిత్రబృందం, సంతోష్, బాల నారాయణ, నున్న శ్రీనివాస్ వెంకటేష్, కైతలాపూర్ వెంకటేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సిల్క్ ఇండియా షోరూం ప్రారంభోత్సవానికి హాజరైన ఐటీ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు






**నమస్తే హైదరాబాద్ (కుకట్పల్లి) :** కె పి హెచ్ బి కాలనీ రోడ్ నెంబర్ వన్ లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ సిల్క్ ఇండియా షోరూమ్ ప్రారంభ కార్యక్రమానికి ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మరియు టిపిసిసి ఉపాధ్యక్షుడు %ఽ% జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ %ఽ% కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.దీపం వెలిగించి షోరూమ్ ను ప్రారంభించారు. నిర్వాహకులకు శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు.వినియోగదారుల హృదయాలను ఆకట్టుకునేలా వ్యాపారం నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లక్ష్మయ్య ,గొట్టిముక్కల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లై ఓవర్ నిర్మాణం అడ్డుకుని తీరుతాం..!

## -బగ్గుమంటున్న వ్యాపారస్తులు

**తిరుమలగిరి. సెప్టెంబర్ 24, (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):** తిరుమలగిరి పట్టణ మండల కేంద్రంలోని చౌరస్తాలో ప్రతిపాదిత ఫ్లైఓవర్ నిర్మాణం పై వ్యాపారులు అగ్రహారం వ్యక్తం చేశారు. భారీ ఎత్తున ర్యాలీ నిర్వహి ంచి రోడ్డుపై బైఠాయించి నిరాసన తెలిపారు. తొర్రూరు వలిగొండ జాతీయ రహదారిపై నిర్మించబోయే ఫ్లైఓవర్ వల్ల తమ వ్యాపారాలు దెబ్బతింటాయని పట్టణ వాణిజ్య కేంద్రం పాడైపోతుందని వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేశారు. చౌరస్తా లో ఫ్లై ఓవర్ నిర్మాణం జరగనీయం ఎట్టి పరిస్థితుల్లో నూ అడ్డుకుంటాం అని వ్యాపారులు స్పష్టం చేశారు. వెంటనే జాతీయ రహదారి అధికారులు స్పందించి ప్రత్యామ్నాయ ప్రణాళికను ప్రకటించాలని డిమాండ్ చేశారు.

ఈ ఆందోళనతో రోడ్డుపై భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు కొంతసేపటికి పోలీసులు జోక్యం చేసుకొని వాహనాలను వేరే మార్గం ద్వారా మళ్లించడంతో ట్రాఫిక్ క్రమబద్ధం అయింది. స్థానికులు కూడా వ్యాపారులకు మద్దతు పలుకుతూ ఫ్లై ఓవర్ నిర్మాణాన్ని కూడా సమీక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఘటనతో తిరుమలగిరి పట్టణం ఒకసారిగా ఉద్రిక్తత వాతావరణంలోకి వెళ్లిపోయింది.




ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్, సామాజిక ఉద్యమకారులు కొత్తగట్టు మల్లయ్య, కందుకూరి ప్రవీణ్, వ్యాపారవేత సామా ఆంజనేయులు, జట్టి మురళి, భాస్కర్, త్రిశూల్, దిలీప్, మధు, శ్రీహరి, గణేష్, రాంప్రభూ, బత్తుల శ్రీను నాగ నందు, నాని, సాయిలు, ఈశ్వర్ వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ దైవచింతనను అలవర్చుకోవాలి ఎస్ఐ ఎం. ఐలయ్య



**నాగారం, నమస్తే హైదరాబాద్ (సెప్టెంబర్ 24** ప్రతి ఒక్కరూ దైవచింతనను అలవర్చుకోవాలని నాగారం ఎస్సై ఎం.ఐలయ్య అన్నారు. బుధవారం నాగారం మండల పరిధిలోని మాచిరెడ్డిపల్లి గ్రామంలో దుర్గామాత విగ్రహ ప్రతిష్టాపన ఎనిమిదవ వార్షికోత్సవంను పురస్కరించుకొని దుర్గా మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ అన్నిదానాల కన్నా అన్నదానం మిన్న అని అన్నారు.ఈ సందర్భంగా నాతి వెంకన్న జయమ్మ నాతి శ్రీనివాస్ లావణ్య దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 200 మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి వెంకట్ రెడ్డి యలమకంటి సోమయ్య భయ్యం వెంకన్న కొలిపాక సాయి కుమార్ కమిటీ సభ్యులు శీల వీరమల్లు శీల లింగమల్లు శీల భద్రయ్య మాద స్వామి మాద సోమరాజు మున్నా మట్టగజం అంజయ్య రవీందర్ ఆకుల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోలిపాక సాయి కుమార్ ను సన్మానించిన నాగారం బంగ్లా గ్రామస్తులు

**నాగారం నమస్తే హైదరాబాద్: (సెప్టెంబర్ 24)** తుంగతుర్తి నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా కొలిపాక సాయి కుమార్ ను ఇటీవల తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు నియమించిన సందర్భంగా బుధవారం నాగారం బంగ్లా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కొణిరెడ్డి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నాగారం బంగ్లా గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం ఉంటుందని కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల కోసం ప్రవేశపెడుతున్న 6 గ్యారంటీలతో పాటు ప్రతి సంక్షేమ పథకాన్ని గడపగడపకు (ఇంటింటికి), ప్రతి వ్యక్తికి చేరే విధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కన్నెబోయిన రామ్మూర్తి, భయం వెంకన్న, కొణిరెడ్డి లింగారెడ్డి, పులగం సంజీవరెడ్డి, చేరిక నరేందర్ రెడ్డి,అనంతోరాజు కరుణాచారి, కొణిరెడ్డి రవీందర్ రెడ్డి, షేక్ యాకుబ్, మంగదుడ్ల వీరయ్య, ననుబోతుల ఉప్పలయ్య, అవిలయ్య, వీరయ్య, వెంకటయ్య, గంట రామ్మూర్తి, తండు శ్రీను, జవీద్,నాగరాజు గుండుమియా, తదితరులు పాల్గొన్నారు.



# గీత కార్మికుల సంక్షేమానికి 5000 కోట్లు కేటాయించాలి

### కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోలగాని జయరాములు





యాదాద్రి జిల్లా **ఆత్మకూర్ (ఎం) (నమస్తే హైదరాబాద్):** తెలంగాణ రాష్ట్రంలో కల్లుగీత వృత్తి చేస్తున్న ప్రతి గీత కార్మికుడి కుటుంబానికి రెండు లక్షల రూపాయల సబ్సిడీ రుణం అందించాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలా గాని జయరాములు రాష్ట్ర ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు.బుధవారం రోజున మండలం లో ని పీఎస్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన కల్లుగీత కార్మిక సంఘం మండల ఆరో మహాసభ కు ముఖ్య అతిథులుగా విచ్చేసిన జయరాము లు మాట్లాడుతూ రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని వారి సంక్షేమానికి ప్రభుత్వం 5000 కోట్లు రూపాయలు కేటాయించి ప్రతి కుటుంబానికి రెండు లక్షల రూపాయల సబ్సిడీ రుణం అందించడం వల్ల వారి ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని అన్నారు. అదేవిధంగా కల్లుగీత వృత్తి ప్రమాదకరమైన వృత్తి అని తెలిసినా కల్లుగీత వృత్తిని గీత కార్మికులు గత్యంతరం లేని పరిస్థితుల్లో కొనసాగిస్తున్నారని అట్టి వృత్తికి ప్రభుత్వం రక్షణ కల్పించి ఆధునీకరించి ఉపాధి అవకాశాలు మెరుగుపడేలా చర్యలు చేపట్టాలని కోరారు ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం కూడా చిత్తశుద్ధితో కల్లుగీత కార్మికుల సంక్షేమానికి పనిచేస్తలేవని గీత కార్మికులను ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నారని తమ ఎన్నికలలో ఉపయోగించుకొని ప్రభుత్వాలుగా మారిన తర్వాత మర్చిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి విషయాన్ని గీత కార్మికులు గుర్తించి వారి సమస్యల పరిష్కారం కోసం చైతన్యవంతమై అమర వీరులు ఇచ్చిన స్ఫూర్తితో ఉద్యమాల ద్వారానే తమ సమస్యలు పరిష్కారం అవుతాయని భావించి ఉద్యమాలలో పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొని ఉద్యమాలను చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ మహసభకు హాజరైన జిల్లా అధ్యక్షులు రాగీర్ కృష్ణయ్య మాట్లాడుతూ జిల్లాలో వృత్తి చేస్తున్న గీత కార్మికులందరికీ కాటమయ్య రక్షణ కవచలు అందించాలని జిల్లాలో పెండింగ్లో ఉన్న ఎక్స్ గ్రేషియా లకు నిధులు విడుదల చేసి బాధిత కుటుంబాలకు అందించాలని నందనంలో నీరా తాటి ఈత ఉత్పత్తుల శిక్షణ కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలని గీత కార్మికులకు ఇస్తామన్న పెన్షన్ 4000 రూపాయలు ఇవ్వాలని. ప్రతి గీత కార్మికుడికి మోటార్ సైకిల్ ఇవ్వాలని ప్రతి సొసైటీకి 5 ఎకరాల భూమి కేటాయించి నీటి వసతి కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. వైన్ షాపులలో 15% నుండి 25 శాతానికి కేటాయించి అట్టి షాపులను గీత సొసైటీలకు అందించాలని కోరారు.ఈ మహసభలో స్థానిక ఎంపీపీ శ్రీమతి తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్.సంఘం రాష్ట్ర నాయకులు బీస్ చందర్ గౌడ్. సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దూపటి వెంకటేష్. జిల్లా సహాయ కార్యదర్శి చెరుకు మల్లేశం. మండల గౌరవ అధ్యక్షులు గడ్డం దశరథ గౌడ్ మండల అధ్యక్షుడు రంగ సత్యనారాయణ గౌడ్ మండల గౌడ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ముగిసిన ఉప్పల్ లిటిల్ పవర్ డిగ్రీ కాలేజ్ ఎన్ ఎస్ ఎస్ ప్రత్యేక శిబిరం





**హైదరాబాద్, సెప్టెంబర్ 24 ( నమస్తే హైదరాబాద్):** మెడ్చల్%-%మల్కాజిగిరి జిల్లా, ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని మాధారం గ్రామంలో లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కాలేజ్ ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో వారం రోజులపాటు నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ ప్రత్యేక శిబిరం విజయవంతంగా ముగిసింది. ఈ శిబిరంలో విద్యార్థులు వివిధ సామాజిక కార్యక్రమాలలో పాల్గొని గ్రామ ప్రజలలో చైతన్యం నింపారు.శిబిరం సందర్భంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమం, ఆరోగ్య శిబిరం, ఓటర్ నమోదు అవగాహన, డిజిటల్ పేమెంట్స్, బాలిక విద్య, పాఠశాల మానివేతపై అవగాహన, రోడ్డు భద్రతా కార్యక్రమాలు నిర్వహించబడగా, పల్లె శుభ్రత మరియు పర్యావరణ పరిరక్షణపై కూడా ప్రత్యేక దృష్టి సారించారు.చివరి రోజున విద్యార్థులు గ్రమంలోని దేవాలయం, పాఠశాల, బస్ స్టాండ్ మరియు ఇతర ప్రదేశాలలో చెట్ల నాటడం జరిపి, బస్ స్టాండ్ వద్ద పెయింటింగ్ కార్యక్రమం నిర్వహించి గ్రామ అందాన్ని మరింత మెరుగుపరిచారు.
ఈ శిబిరంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. ఎం.ప్రశాంత్, సభ్యులు నవీన్ కుమార్, బోధకులు, వాలంటీర్లు చురుకుగా పాల్గొన్నారు.గ్రామ పెద్దలు, ప్రజలు ఈ శిబిరాన్ని అభినందిస్తూ విద్యార్థుల కృషిని ప్రశంసించారు. మాజీ సర్పంచ్ శ్రీ యాదగిరి ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. ఎం.ప్రశాంత్ అన్ని ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లను అభినందించారు.

# హెచ్ఎంటి నగర్ చెరువు కట్టపై కొనసాగుతున్న వాకింగ్ ట్రాక్ పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్



**ఉప్పల్, సెప్టెంబర్ 24 ( నమస్తే హైదరాబాద్):** హెచ్ఎంటి నగర్ చెరువు కట్టపై హెచ్ఎంటి నగర్ నుండి హైకోర్టు కాలనీ వరకు ఉన్న వాకింగ్ ట్రాక్ మట్టి రోడ్డు గుంతలు ఏర్పడి స్థానిక వాకర్లకు ఇబ్బందులు కలుగుతున్న నేపథ్యంలో, రూ.17 లక్షల వ్యయంతో వాకింగ్ ట్రాక్ రోడ్డును పునరుద్ధరించే పనులు చేపట్టబడినవి.ఈ కార్యక్రమంలో భాగంగా గుంతలను పూడ్చి, మట్టిని వేసి రోడ్డును చదును చేసి వాకింగ్ చేసుకునే వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా సౌకర్యవంతమైన వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తున్నారు. బుధవారం నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ కొనసాగుతున్న పనులను స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కొనసాగుతున్న పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. స్థానికులు, వాకర్స్ కోరిక మేరకు పనులు చేపట్టడం పట్ల కార్పొరేటర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో హెచ్ఎంటి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు యాదగిరి రెడ్డి, నర్సింగ్ రావు, కిరణ్, మక్బూల్, రామరాజు, సాయి జన్ శేఖర్, కట్ట బుచ్చన్న గౌడ్, విటల్ యాదవ్ భూపాల్ రెడ్డి, దాసరి కర్ణ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మీరేం మనుషులు రా.. ఆస్తి కోసం ఎంతకు తెగించారో తెలుసా..?




ఆస్తి వివాదాలు, కుటుంబ తగాదాలు ఎంతటి దారుణాలకు దారితీస్తాయో కర్నూలు జిల్లాలో జరిగిన ఈ ఘటనే చెబుతోంది. పత్తికొండ మండలం చక్రాల గ్రామంలో కేవలం ఆస్తి కోసం కన్న బంధువులు, ప్రాణ స్నేహితుడు కలిసి ఒక యువకుడిని దారుణంగా హత్య చేశారు. ఈ సంఘటన స్థానికంగా తీవ్ర సంచలనం సృష్టించింది. చక్రాల గ్రామానికి చెందిన పద్మనాభరెడ్డి ఎద్దుల పోటీలకు ఎద్దులను తరలించే బండ్లకు డ్రైవర్గా పనిచేస్తుంటాడు. అతనికి గ్రామంలో 14 సెంట్ల స్థలం ఉంది. ఆ స్థలాన్ని అమ్ముకోవాలనుకున్నప్పుడు పద్మనాభరెడ్డి చిన్నాన అయిన రాజశేఖర్ రెడ్డి ఆ స్థలాన్ని తనకు అమ్మమని అడిగాడు. అయితే కుటుంబ తగాదాల కారణంగా పద్మనాభరెడ్డి అందుకు నిరాకరించాడు. తన బంధువైన రాజశేఖర్ రెడ్డికి కాకుండా అదే గ్రామానికి చెందిన గొల్ల రంగడికి ఆ స్థలాన్ని అమ్మాడు. సుపారీ తీసుకుని స్నేహితుడి ద్రోహం తనకు స్థలం అమ్మలేదన్న కోపంతో రాజశేఖర్ రెడ్డి పద్మనాభరెడ్డిపై పగ పెంచుకున్నాడు. తన బావమరిది రామ్ కొండను గ్రామానికి పిలిపించుకొని పద్మనాభరెడ్డిపై దాడి చేయించాడు. ఈ దాడిలో పద్మనాభరెడ్డి గాయపడ్డాడు. ఆ తర్వాత తన బంధువులపై ప్రతీకారం తీర్చుకుంటానని.. వారిని చంపుతానని పద్మనాభరెడ్డి అన్నాడు. ఈ మాటలు రాజశేఖర్ రెడ్డికి భయం పుట్టించాయి. దీంతో పద్మనాభరెడ్డిని చంపేయాలని నిర్ణయించుకున్నాడు. పద్మనాభరెడ్డిని చంపడానికి రాజశేఖర్ రెడ్డి ఒక దారుణమైన ప్లాన్ వేశాడు. పద్మనాభరెడ్డికి చిన్ననాటి నుంచి ప్రాణ స్నేహితుడైన బోయ గంప అయ్యన్నను కలిశాడు. పద్మనాభరెడ్డి తమను చంపుతాడని.. అతన్ని చంపి ఇస్తే రూ.1.30 లక్షలు ఇస్తానని డీల్ కుదుర్చుకున్నాడు. డబ్బులకు ఆశపడ్డ అయ్యన్న స్నేహాన్ని మరిచి పద్మనాభరెడ్డిని చంపేందుకు ఒప్పుకున్నాడు.
హత్య, మృతదేహం మాయం పథకం ప్రకారం.. బోయ గంప అయ్యన్న పద్మనాభరెడ్డిని పొలం దగ్గరికి వెళ్దామని నమ్మబలికి వెంట తీసుకువెళ్లాడు. అక్కడ ఇద్దరూ కలిసి మద్యం సేవించిన తర్వాత అయ్యన్న తన సుపారీ బృందంతో (శ్రీరాముడు, సిద్ధరాముడు, రాజశేఖర్ రెడ్డి) కలిసి పద్మనాభరెడ్డిని చంపాడు. హత్య తర్వాత రాజశేఖర్ రెడ్డికి ఈ విషయం చెప్పాడు. డోన్-ప్యాపిలి హైవే దగ్గర ఉన్న వెంగళంపల్లి చెరువులో మృతదేహాన్ని పడేయమని రాజశేఖర్ రెడ్డి చెప్పగా సుపారీ బృందం ఒక సంచిలో పద్మనాభరెడ్డి మృతదేహాన్ని ఉంచి.. రాయి కట్టి చెరువులో వదిలేశారు.
అనుమానంతో పోలీసులకు ఫిర్యాదు మూడు నెలల తర్వాత పద్మనాభరెడ్డిపై ఉన్న కేసుల విచారణ కోసం పోలీసులు అతని ఇంటికి వెళ్లగా పద్మనాభరెడ్డి భార్య శిరీష తన భర్త మూడు నెలలుగా ఇంటికి రాలేదని చెప్పింది. సాధారణంగా ఎద్దుల బండి డ్రైవర్గా వెళ్తే 15-20 రోజులు బయట ఉండేవారని కానీ ఇంత కాలం ఎప్పుడూ లేదని శిరీష పోలీసులకు చెప్పింది. దీంతో అనుమానం వచ్చిన పోలీసులు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు.

## కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలకు తరలి వెళ్ళిన మహిళలు



**ఉప్పల్, సెప్టెంబర్ 24 ( నమస్తే హైదరాబాద్):** హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులో భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బతుకమ్మ పండుగ సంబరాల్లో భాగంగా బుధవారం నాచారం డివిజన్ నుంచి సుమారు 50 మంది మహిళలు కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ ఆధ్వర్యంలో తరలివెళ్లి బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తెలంగాణ అస్తిత్వాన్ని తెలిపే పూల పండుగ బతుకమ్మ పండగ అని పేర్కొన్నారు. టిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ పండుగ సంబరాలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాచారం డివిజన్ మహిళా మాజీ ప్రెసిడెంట్ ప్రీతి రెడ్డి, సాయి జన శేఖర్, కట్ట బుచ్చన్న గౌడ్, విట్టల్ యాదవ్, భూపాల్ రెడ్డి, దాసరి కర్ణ, చంద్రశేఖర్, వాసు, కృష్ణ తో పాటు మహిళలు తరలి వెళ్లారు.

## మహంకాళి దేవాలయంలో అన్నపూర్ణ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు



**ఉప్పల్, సెప్టెంబర్ 24 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ మహంకాళి దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. మూడవరోజు బుధవారం అన్నపూర్ణ దేవి అమ్మవారి అలంకరణ లో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ తెల్కల మోహన్ రెడ్డి,
ధర్మకర్తలు మాశెట్టి రాఘవేంద్ర, మీనంపల్లి అండాళు, గుమ్మడెల్లి క్రిష్ణ, ఆలయ అర్చకులు నవీన్ కుమార్,భక్తులు పూజారి హనుమంతు. మంద సుమన్ కృష్ణారెడ్డి, కృష్ణారెడ్డి, గుమ్మడల్లి రాజు, కనామైన నరేష్ . కన్యమైన సురేష్, తీగ గిరిధర్, మీనంపెల్లి తరుణ్ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నవదుర్గ మాత యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా కొనసాగుతున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



**ఉప్పల్, సెప్టెంబర్ 24 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ గాంధీ విగ్రహం వద్ద నవదుర్గ మాత యూత్ అసోసియేషన్, "రైడర్ రాజు" ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా బజార్ కృష్ణ గౌడ్ ని శాలువా తో సత్కరించారు , ఈ కార్యక్రమంలో బజార్ వేణు గౌడ్,పల్లె రాజ్కుమార్ గౌడ్, బుర్ర శేఖర్ గౌడ్, పాతగొని గురునాథ్ గౌడ్ , జంగా రెడ్డి , చిరంజీవి , ముక్కామల ఓంప్రకాష్ గౌడ్, రాము తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ డివిజన్, భవాని నగర్ కాలనీ లో జరుగుతున్న బాక్స్ డ్రైన్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

### – బాక్స్ డ్రైన్ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులకు సూచన





**ఉప్పల్, సెప్టెంబర్ 24 ( నమస్తే హైదరాబాద్):** మల్లాపూర్ డివిజన్ పరిధిలోని భవాని నగర్ కాలనీ కమాన్ వద్ద 78 లక్షల రూపాయలతో జరుగుతున్న ఆర్ సి సి బాక్స్ డ్రైన్ పనులను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాక్స్ డ్రైన్ పనుల నాణ్యత ప్రమాణాలను పాటించాలని అధికారులను సూచించారు. మల్లాపూర్ డివిజన్లో డ్రైనేజీ సమస్యలు శాశ్వతంగా పరిష్కరించేందుకు అవసరమైన కొత్త పైప్ లైన్లను నిర్మించేందుకు నిధులు తీసుకువస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. గ్రామపంచాయతీ హయాంలో వేసిన డ్రైవ్ లైన్ల మూలంగా ప్రస్తుతం పెరిగిన జనాభా కనుగుణంగా లేకపోవడం డ్రైనేజీ సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దేవేందర్, జిఎచ్ఎంసి, కాప్రా సర్కిల్ ఏ ఈ. శ్రవంతి, స్థానిక నాయకులు కటార్ల భాస్కర్, పైళ్ల ప్రవీణ్, సంతోష్ యాదవ్, రంగారెడ్డి, మల్లారెడ్డి, రేగళ్ల సతీష్ రెడ్డి, స్థానిక కాలనీ వాసులు, బాబు, అజీమ్, శ్రీమన్నారాయణ, హనుమాన్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ వెలుగు గుట్ట దేవాలయంలో కాశీ అన్నపూర్ణ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ దుర్గా పరమేశ్వరి అమ్మవారు





**ఉప్పల్, సెప్టెంబర్ 24 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ క్రికెట్ గ్రౌండ్ ప్రక్కన వెలుగుగుట్ట దేవాలయం నందు ఆ జగన్మాత శ్రీ దుర్గా పరమేశ్వరి అమ్మవారు దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో ప్రతిరోజు ఒక అలంకరణతో భక్తులకు దర్శనం ఇస్తున్నారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం మూడవ రోజు శ్రీ దుర్గా పరమేశ్వరి అమ్మవారు కాశీ అన్నపూర్ణ దేవి అలంకారంలో అత్యంత కన్నుల పండుగగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అమ్మవారికి పంచామృత అభిషేకము, దుర్గాసూక్తము, శ్రీ సూక్తంతో మహాభిషేకము, అన్నపూర్ణ అలంకారము, సుహాసినిలచే కుంకుమార్చన, 16 రకాల హారతులు, మహా మంగళహారతి మంత్రపుష్పము తీర్థప్రసాద వితరణ విశేషంగా విచ్చేసిన భక్తుల మధ్య కన్నుల పండుగ జరిగింది. తదనంతరము చండీ హెూమము పేద పండితులచే నిర్వహించడం జరిగింది. అనంతరం మహా మంగళ హారతి తీర్థ ప్రసాద వితరణ అన్న ప్రసాద వితరణ విశేషంగా విచ్చేసిన భక్తుల నడుమ అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరిగింది. సాయంత్రం 6 గంటలకు శ్రీ చక్రానికి కుంకుమార్చన మహా మంగళ హారతి తీర్థప్రసాద వితరణ ఎనిమిది గంటలకు ఊంజల్ సేవ దేవాలయ అర్చక సిబ్బందిచే నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమాలకు దేవాలయ అర్చక సిబ్బందితోపాటు దేవాలయ కార్యనిర్వాహణాధికారి మరియు కమిటీ సభ్యులు రఘు, మురలీకృష్ణ, శ్రీకాంత్ రెడ్డి, దాతలు విజయ్ కుమార్ , సురేష్ బాబు , రాజకుమార్ పాండే , గొరిగే మల్లేష్ (ఏ.జి.పి) దంపతులు, మంజుల,లక్ష్మి,కవిత,సునీత విశేషమైన భక్తులు నడుమున బుధవారం కార్యక్ర పూర్తి అయ్యాయి. రేపు అమ్మ వారు కాత్యాయనీ దేవి అలంకారంలో దర్శనం ఇవ్వనున్నారు.

# అన్నపూర్ణ అవతారంలో అమ్మలగన్నయమ్మ..



విజయవాడ, సెప్టెంబర్ 24: దేశవ్యాప్తంగా శరన్నవరాత్రులు ప్రారంభమైనాయి. దుర్గమ్మ తొలి రోజు శ్రీబాలా త్రిపుర సుందరి దేవి అవతారంలో.. రెండో రోజు వేద మాత శ్రీ గాయత్రీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఇక ముచ్చటగా మూడోరోజు.. అంటే బుధవారం అమ్మలగన్నయమ్మ.. ముగ్గురమ్మల మూలపుటమ్మ.. దుర్గమ్మ శ్రీఅన్నపూర్ణదేవి అవతారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. సృష్టి, స్థితి, లయకు కారణభూతమైన దుర్గమ్మ.. సమస్త జీవకోటికి ప్రాణాధారమైన ఆహారాన్ని అందించే దేవతగా శ్రీ అన్నపూర్ణదేవిని భక్తులు కొలుస్తారు. అన్నం.. జీవుల మనుగడకు ఆధారం. అందుకే అన్నం పరబ్రహ్మ స్వరూపమని. ఉదకం నారాయణ స్వరూపమని పెద్దలు చెబుతారు. ఈ రూపంలో అమ్మవారిని పూజిస్తే బుద్ధి వికాసం, సమయస్ఫూర్తి, కుశలత, వాక్శుద్ధి సిద్ధిస్తాయని శాస్త్ర పండితులు ఉవాచ. అన్నపూర్ణదేవిని పూజిస్తే.. ఆకలిదప్పులు తదితర బాధలు ఉండవని చెబుతారు.

అమ్మవారికి నైవేద్యంగా.. ఇక ఈ రోజు అన్నపూర్ణ దేవికి గంధంతోపాటు పసుపు రంగు వస్త్రాన్ని సమర్పిస్తారు. అలాగే అన్నపూర్ణ దేవికి గారెలు, క్షీరాన్నం, దద్యోజనాన్ని నైవేద్యంగా పెడతారు.

అమ్మవారి రూపం.. అర్థం పరమార్థం.. అన్నపూర్ణాదేవి రూపం విశిష్టమైనది.. ఎందుకంటే.. ఎడమ చేతిలో బంగారు పాత్రతోపాటు తన భర్త ఈశ్వరునికి భిక్ష అందించే రూపంలో అన్నపూర్ణను దర్శించుకుంటే ఆకలి బాధలు ఉండవని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ రూపంలో అమ్మవారిని ధ్యానిస్తే.. ధనధాన్యవృద్ధి, ఐశ్వర్య సిద్ధి కలుగుతాయి. అమ్మవారి చేతిలోని అక్షయ పాత్ర సకల శుభాలను కలిగిస్తుంది. లోకంలో జీవుల ఆకలి తీర్చడంకన్నా మించినది ఏదీ లేదని ఈ అలంకారం వెనుక ఉన్న అర్థం పరమార్థం..

ఈ పూలతో పూజించాలి.. ఈ స్తోత్రాలు చదవాలి.. అన్నపూర్ణ దేవిని తెలుపు, పసుపు పూలతో పూజించాలి. ఈ మూడో రోజు అన్నపూర్ణాదేవి స్తోత్రాలతోపాటు ఆదిశంకరాచార్యులు రచించిన సౌందర్యలహరిని పారాయణం చేస్తే శుభ ఫలితాలు సంప్రాప్తిస్తాయని పెద్దలు చెబుతారు.

అన్నపూర్ణ దేవిని తెలుపు, పసుపు పూలతో పూజించాలి. ఈ రోజు అన్నపూర్ణాదేవి స్తోత్రాలతో పాటు ఆది శంకరాచార్యులు రచించిన సౌందర్యలహరి కూడా చదువుకుంటే శుభ ఫలితాలు పొందుతారని పురాణేతిహాసాల చెబుతున్నాయి.

బెజవాడ కనకదుర్గమ్మ..ఇక ఈ రోజు అమ్మలగన్నయమ్మ ముగ్గురమ్మల మూలపుటమ్మ.. ఇంద్రకీలాద్రిపై శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో కొలువు తీరిన దుర్గమ్మ శ్రీఅన్నపూర్ణదేవి అవతారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. తెల్లవారుజామున 4 గంటలకే అమ్మ వారని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. రాత్రి 11.00 గంటల వరకు రద్దీ కొనసాగనుంది. అయితే మంగళవారం ఒక్క రోజు అమ్మవారిని లక్ష మంది భక్తులు దర్శించుకున్నారని దేవాలయ ఉన్నతాధికారులు వెల్లడించారు. అలాగే ప్రసాదం, దర్శన టికెట్ల ద్వారా దేవస్థానానికి భారీగా ఆదాయం వచ్చిందని తెలిపారు. ఈ రోజు సైతం లక్షలకు పైగా భక్తులు అమ్మవారిని దర్శించుకుంటారని అధికారుల అంచనా వేస్తున్నారు.

అధికారులు అప్రమత్తం.. భారీగా పోలీసులు.. దసరా నవరాత్రులు నేపథ్యంలో అమ్మవారి దర్శనానికి తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా... దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భారీగా భక్తులు విజయవాడకు తరలి వస్తున్నారు. అమ్మవారి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురు కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టింది.







## కొండపల్లి మున్సిపాలిటీ లో పారిశుధ్యలోపం..!

**నమస్తే హైదరాబాద్ :** మున్సిపాలిటీ లో ఉన్న బి.కాలనీ మీదుగా దర్గాకు వెళ్లే ప్రధాన రహదారి లో విచ్చలవిడిగా చెత్త వేయడంతో దుర్వాసన మరియు దోమల బెడదాతో తలలేక పోతున్నారు వాహనదారులు మరియు స్థానికులు. దుర్వసన వస్తున్న పట్టించుకోని మునిసిపాలిటీ సిబ్బంది తీరు గమనార్హాం. వైరల్ జ్వరాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న కన్నెత్తి చూడని వైనంతో కొండపల్లి లో ప్రసిద్ధి 'దర్గాకు' వెళ్లే భక్తులు దుర్వాసనతో ముక్కులు మూసుకుంటూ వెళుతున్నటువంటి తీరు అలాగే రోడ్డుపై మొరుగు నీళ్లు నిలవడంతో మార్గం అంత అధ్వానంగా ఉందని వాపోతున్నారు.

## ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదును కలసిన ఏపీ లైవ్‌స్టాక్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్లు..



**నమస్తే హైదరాబాద్ :** విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలో మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదును వారి కార్యాలయంలో ఏపీ లైవ్‌స్టాక్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్లు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఏపీ లైవ్‌స్టాక్ డెవలప్మెంట్ కార్పొరేషన్ రాష్ట్రంలో పశుపోషణ రంగాన్ని ఆధునికీకరిస్తూ, రైతులకు ఆధునిక బ్రీడింగ్, ఆరోగ్య సేవలు అందించడంలో ప్రధాన పాత్ర పోషిస్తోందన్నారు.ఏపీలో పశుపోషణ రంగాన్ని అభివృద్ధి చేసే విధంగా సంబంధిత కార్యక్రమాలు అమలు చేయడంలో తగు రీతిలో సేవలు అందించి ప్రభుత్వ లక్ష్యాలను సాధించాలని వారికి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ వారికి సూచించారు. మైలవరం నియోజకవర్గ పరిధిలోని కీర్తిరాయునిగూడెం గ్రామానికి చెందిన డైరెక్టర్ దొండపాటి విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## పిచ్చుకల మనుగడ కోసం వినూత్న ఆలోచన.. ఆకట్టుకుంటున్న మాస్టారు ప్రయత్నం

పిచ్చుకలు అంతరించ పోకుండా ఉండాలి అని రిటైర్డ్ ఉపాధ్యాయుడు విన్నుతంగా శ్రమిస్తున్నాడు. రైతుల దగ్గర నుండి వరి పంట సేకరించి వాటిని అందంగా కుంచెలుగా తయారుచేసి ప్రతి గ్రామంలో వుండే దేవాలయాలు, పాఠశాలలులో కడుతు అందరిని ఆకట్టుకుంటున్నాడు. ఈ విదంగా ఏర్పాటు చేయడం వల్ల పిచ్చుకులుకు ఆహారం దొరుకుతుంది. తద్వారా పిచ్చుకలు జాతి అభివృద్ధి చెందుతాయి అని మాస్టర్ చెబుతున్నారు.కాకినాడ జిల్లా తుని పట్టణానికి చెందిన ఉపాధ్యాయుడు దాలినాయడు 2019 లో పదవి విరమణ చేసారు. అయన పదవి విరమణ దగ్గర నుండి పిచ్చుకలు అంతరించ పోకూడదనే ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మొదట వరి పంటతో ఈ కుంచెలు కట్టడం ఒక రైతు దగ్గర నేర్చుకొని.. తరవాత తనే స్వయంగా కుంచెలు కట్టడం మొదలుపెట్టారు. వీటిని తుని పరిసర ప్రాంతాలు దేవాలయాలు, పాఠశాలలు కట్టడం మొదలుపెట్టారు. తరువాత తన దగ్గర చదువుకున్న స్టూడెంట్స్ కు ఈ విద్య నేర్పించారు. హరిత వికాస్ ఫౌండేషన్ ఏర్పాటు గ్రామాలులో వుండే మహిళలుకు పక్షులకు కుంచలు కట్టడం నేర్పించారు. తరువాత రాష్ట్ర మొత్తం తిరుగుతూ అందరికి ఈ కుంచెలు కట్టడం నేర్పిస్తున్నారు.




పిచ్చుకలు అంతరించిపోకూడదనే ఉద్దేశం మొదట రైతులు దగ్గర నుండి వరి పంట సేకరించి ఈ కుంచెలు కట్టేవాడినని ఆయన తెలిపారు. తరువాత నాకున్న భూమిలో వరి సాగు చేస్తు ఈ కార్యక్రమం చేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం అన్నదాతలతో కలిసి ఏర్పాటు చేస్తే రైతులకు మంచి అవకాశాలు ఏర్పడుతాయి. అని ఆయన అంటున్నారు.

# స్వదేశీ పరిజ్ఞానంతో బ్రౌజింగ్ యాప్.. జోహోను పరిచయం చేసిన కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్

కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ జోహోకు మారాలనే తన ఉద్దేశ్యాన్ని ప్రకటించారు. డాక్యుమెంట్ యాక్సెస్, స్ప్రెడ్‌షీట్‌లు, ప్రెజెంటేషన్‌ల కోసం తాను స్వదేశీ ఉత్పత్తి జోహోకు మారుతున్నట్లు వివరిస్తూ ఇటీవల ఒక వీడియోను విడుదల చేశారు. ఈ నేపథ్యంలోనే బుధవారం (సెప్టెంబర్ 24) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో జరిగిన కేంద్ర మంత్రి మండలి నిర్ణయాలను జోహో షో ద్వారా వివరించారు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్. తాను క్రమంగా స్వదేశీ వెబ్ బ్రౌజర్ జోహోకు మారుతున్నానని తెలిపారు.

ప్రస్తుతం, ప్రపంచవ్యాప్తంగా చాలా మంది గూగుల్ క్రోమ్, మొజిల్లా ఫైర్‌ఫాక్స్, మైక్రోసాఫ్ట్ ఎడ్జ్, సఫారీ, ఒపెరా వంటి బ్రౌజర్‌లను ఉపయోగిస్తున్నారు. అయితే సెప్టెంబర్ 21వ తేదీ సాయంత్రం 5 గంటలకు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జాతినుద్దేశించి చేసిన ప్రసంగంలో, ప్రజలు స్వదేశీని స్వీకరించాలని కోరారు. వ్యాపారాలు స్వదేశీ వస్తువులను గర్వంగా విక్రయించాలని ఆయన కోరారు. ప్రధానమంత్రి స్వదేశీని స్వీకరించాలన్న పిలుపునకు ప్రతిస్పందనగా, ఐటీ మంత్రి అశ్విని వైష్ణవ్ ఒక ముఖ్యమైన ప్రకటన చేశారు. డిజిటల్ వినియోగం కోసం తాను జోహో యాప్‌కు మారుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. అన్నట్లుగా కేంద్ర కేబినెట్ నిర్ణయాలను సైతం మీడియా ముందు జోహో యాప్ ద్వారా వివరించారు. ప్రతి ఒక్కరూ స్వదేశీని స్వీకరించాలని కోరారు.జోహో అంటే ఏమిటి?

జోహో అనేది ఒక భారతీయ సాఫ్ట్‌వేర్ డెవలపర్. చెన్నైకి చెందిన జోహో కంపెనీ పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారైంది. జోహో విస్తారమైన ఉత్పాదకత సాధనాలు, వ్యాపార అనువర్తనాలను అందిస్తుంది. వీటిని ఎక్కువగా %ూఖుఖూ%గా అందిస్తుంది. సరసమైన ధరల బండిల్‌లలో విక్రయిస్తుంది. ఈ విధానం ద్వారా 100 మిలియన్లకు పైగా వినియోగదారులను గెలుచుకుంది. భారత ప్రభుత్వం సిఫార్సు మేరకు స్థానికంగా అభివృద్ధి చేసిన వెబ్ బ్రౌజర్‌ను రూపొందించడానికి కంపెనీ ఒక పోటీని కూడా గెలుచుకుంది.

జోహో ప్రయోజనాలు..!

దీని డాక్యుమెంట్స్, స్ప్రెడ్‌షీట్‌లు, ప్రెజెంటేషన్‌లను సృష్టించడానికి అనుమతిస్తాయి. మీరు దీనిని %మీ% ఆఫీస్ భారతీయ వెర్షన్‌గా కూడా భావించవచ్చు. ఈ భారతీయ కంపెనీ క్లౌడ్-ఆధారిత సాఫ్ట్‌వేర్. వ్యాపార సాధనాలను అభివృద్ధి చేస్తుంది. ఇది ప్రత్యేకంగా చిన్న, పెద్ద వ్యాపారాలకు ఆన్‌లైన్ పనిని సులభతరం చేయడానికి సేవలను అందిస్తుంది. జోహో %జ=వీ%, జోహో మెయిల్, జోహో బుక్స్, జోహో ప్రాజెక్ట్స్ వంటి ఉత్పత్తులు దాని కీలక సాధనాలు. ఇతర కంపెనీలు అమ్మకాలు, అకౌంటింగ్, మార్కెటింగ్, టీమ్ మేనేజ్‌మెంట్, ఇమెయిల్ నిర్వహణ కోసం దాని సాధనాలను ఉపయోగిస్తాయి. జోహో చాలా తక్కువ ధరకు ఒకే ప్లాట్‌ఫామ్‌లో విస్తృత శ్రేణి సాధనాలను అందిస్తుంది. ఈ భారతీయ కంపెనీ ప్రపంచవ్యాప్తంగా పనిచేస్తుంది. మైక్రోసాఫ్ట్, గూగుల్ వంటి దిగ్గజాలతో పోటీపడుతుంది.




జోహో సాధనాలు ఏమిటి?

వ్యాపార, వ్యక్తిగత పనులను సులభతరం చేసే సాధనాలను జోహో అందిస్తుంది. జోహో %జ=వీ% సాధనం కంపెనీలు కస్టమర్ సమాచారం, అమ్మకాలను నిర్వహించడానికి సహాయపడుతుంది. జోహో మెయిల్ ఇమెయిల్‌ను సురక్షితంగా, ప్రకటనలు లేకుండా నిర్వహిస్తుంది. జోహో బుక్స్ అకౌంటింగ్, బిల్లింగ్ కోసం ఉపయోగించవచ్చు. జోహో మీటింగ్ ఆన్‌లైన్ సమావేశాల కోసం ఉపయోగించవచ్చు. ఈ సాధనాల మరొక ప్రయోజనం ఏమిటంటే అవి చవకైనవి. ఒకే ప్లాట్‌ఫామ్‌లో సజావుగా విలీనం చేయడం జరిగింది.

జోహోను ఎలా ఉపయోగిస్తున్నారు?

మీరు మొదటిసారి జోహోను ఉపయోగిస్తుంటే, ఇది చాలా సులభం. మీరు %+శీశీస్త్రశ్రీవ%లో "జోహో" కోసం శోధించి, దాని అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలి. ఈ సైట్‌లో ఖాతాను సృష్టించిన తర్వాత, మీరు డాష్‌బోర్డ్‌ను యాక్సెస్ చేస్తారు. ఈ డాష్‌బోర్డ్‌లో జోహో మెయిల్, జోహో %జ=వీ% లేదా జోహో బుక్స్ వంటి వివిధ సాధనాలు ఉంటాయి. మీ అవసరాలు, పనులకు బాగా సరిపోయే సాధనాన్ని మీరు ఎంచుకోవచ్చు. ఉదాహరణకు, మీకు ఇమెయిల్ అవసరమైతే, జోహో మెయిల్‌ను సెటప్ చేయండి. మీకు కస్టమర్ రికార్డులు అవసరమైతే, %జ=వీ%ని ఉపయోగించండి. ప్రతి సాధనం సరళమైన ఇంటర్‌ఫేస్‌ను కలిగి ఉంటుంది. గైడ్ ప్రాథమిక లక్షణాలను వివరిస్తుంది. కొత్త వినియోగదారులు ఉచిత ప్లాన్‌తో ప్రారంభించి, క్రమంగా మరింత అధునాతన లక్షణాలతో చెల్లింపు ప్రణాళికకు అప్‌గ్రేడ్ చేయవచ్చు. అమెజాన్, టాటా ప్లే, జోమాటో వంటి కంపెనీలు ఈ సాధనాలను ఉపయోగిస్తున్నాయి.

# కుటుంబసమేతంగా దుర్గమ్మను దర్శించుకున్న ఉపరాష్ట్రపతి



విజయవాడ, సెప్టెంబర్ 24: ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ విజయవాడ కనక దుర్గమ్మను దర్శించుకున్నారు. ఈరోజు (బుధవారం) ఇంద్రకీలాద్రి ఆలయానికి చేరుకున్న ఉపరాష్ట్రపతికి ఎండోమెంట్ కమిషనర్ సీహెచ్ రామచంద్ర మోహన్, మినిస్టర్ పార్ధసారథి, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, మున్సిపల్ కమిషనర్ ధ్యాన్చంద్, బోర్ర గాంధీ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులను, మీడియా మిత్రులను కలిసి వైస్ ప్రెసిడెంట్ షేక్ హ్యాండ్ ఇచ్చారు. ఆపై ఇంద్రకీలాద్రి అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనానంతరం వేద పండితుల చేత వేద ఆశీర్వచరం పొందారు. తరువాత అమ్మవారి లడ్డూ ప్రసాదాన్ని, చిత్రపటాన్ని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌కు ఆలయ ఈవో అందజేశారు. కాగా.. విజయవాడ పర్యటన నిమిత్తం గన్నవరం ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్న ఉపరాష్ట్రపతికి గవర్నర్ నజీర్, సీఎం చంద్రబాబు నాయుడు స్వాగతం పలికారు. అనంతరం అక్కడి నుంచి దుర్గమ్మ సన్నిధికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. అక్కడి నుంచి బయలుదేరి విజయవాడ ఉత్సవ్‌లో పాల్గొననున్నారు వైస్ ప్రెసిడెంట్.వీఐపీ, వీవీఐపీ దర్శనాలు రద్దు

మరోవైపు ఉపరాష్ట్రపతి దుర్గమ్మ దర్శనం నేపథ్యంలో ఆలయంలో వీఐపీ, వీవీఐపీ దర్శనాలు నిలుపుదల చేశారు. ఇంద్రకీలాద్రి అమ్మవారి ఆలయంలో ఈరోజు మధ్యాహ్నం మూడు గంటల నుంచి 6 గంటల వరకు వీఐపీ దర్శనాలు రద్దు చేశారు ఆలయ అధికారులు. వీఐపీలు, వీవీఐపీలు తమకి సహకరించాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ విజ్ఞప్తి చేశారు.

# తిరుమల శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం చంద్రబాబు



భక్తులు వాహన సేవలు, సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షించేందుకు ఈ ఏడాది 36 ఎల్‌ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేసింది. 1.16 లక్షల ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లు, రోజూ 25 వేల %ూాణ% టోకెన్లు విడుదల చేయనుంది. భక్తుల రద్దీ దృష్ట్యా అన్ని ప్రివిలేజ్ దర్శనాలు రద్దు చేసి.. వీఐపీ బ్రేక్ దర్శనం స్వయంగా వచ్చే ప్రోటోకాల్ ప్రముఖులకు మాత్రమే పరిమితం చేసింది. భక్తులకు ప్రసాదం అందించేందుకు రోజూ 8 లక్షల లడ్డూలు బఫర్ స్టాక్ రెడీ చేసింది.

గరుడసేవ రోజున 14 రకాల వంటకాలు

ఇక తిరుమలకు వచ్చే భక్తుల కోసం గరుడసేవ రోజున 14 రకాల వంటకాలను టీటీడీ ఏర్పాటు చేసింది. మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం కేంద్రంలో రోజూ ఉదయం 8 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు అన్నప్రసాద వితరణ జరగనుంది. భక్తులకు ఇబ్బంది లేకుండా తిరుమలలో 24 ప్రాంతాల్లో సుమారు 4వేల వాహనాలకు పార్కింగ్ ఏర్పాట్లు చేశారు. తిరుపతిలో అలిపిరి లింక్ బస్‌స్టాండ్, నెహ్రూ మున్సిపల్ గ్రౌండ్, ఇస్కాన్ గ్రౌండ్, ఎస్వీ మెడికల్ కాలేజ్ గ్రౌండ్, భారతీయ విద్యాభవన్ గ్రౌండ్, దేవలోక్, %ూా% టూరిజం ఓపెన్ ఏరియాల్లో మొత్తం 5250 ద్విచక్ర వాహనాలకు, 2700 కార్లకు పార్కింగ్ స్థలం కేటాయించారు.

పార్కింగ్ ప్రదేశం నుంచి తిరుమలకు ప్రత్యేక బస్సులు

పార్కింగ్ ప్రదేశాల నుండి తిరుమలకు ఆర్టీసీ బస్సులను కూడా నడపనున్నారు. సాధారణ రోజుల్లో ఆర్టీసీ బస్సుల ద్వారా 1900 ట్రిప్పులు, గరుడసేవ రోజున 3200 ట్రిప్పులు తిరిగేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. ఈ బ్రహ్మోత్సవాల సందర్భంగా 2వేల మంది టీటీడీ భద్రతా సిబ్బంది, 4700 పోలీసు సిబ్బంది, 450 సీనియర్ అధికారులు విధులు నిర్వహించనున్నారు.

అవాంచనీయ ఘటనలు తలెత్తకుండా ప్రత్యేక నిఘా

తిరుమలలో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా నగరం వ్యాప్తంగా ఉన్నా 3,000 సీసీ కెమెరాలు కమాండ్ కంట్రోల్ రూమ్‌తో అనుసంధానం చేశారు. పారిశుద్ధ్యం కోసం 2300 సిబ్బందితో పాటు, 960 మంది అదనపు సిబ్బంది నియమించారు. కల్యాణకట్టలో భక్తుల తలనీలాల సమర్పణకు అందుబాటులో 1150 మంది క్షురకులు ఉండనున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 28 రాష్ట్రాల నుండి వచ్చిన 298 బృందాల ప్రదర్శనలు జరగనున్నాయి. గరుడసేవ రోజున 20 రాష్ట్రాల నుండి వచ్చిన 37 బృందాలు సంప్రదాయ, ఆధ్యాత్మిక కళారూపాల ప్రదర్శన చేయనున్నారు.

వైద్య శిభిరాల ఏర్పాటు

తిరుమలకు వచ్చే భక్తుల ఆరోగ్య దృష్ట్యా వారు ఏవైనా అనారోగ్య సమస్యలకు గురైతే వెంటనే వైద్య సేవలు అందించేందుకు 60 మంది డాక్టర్లు, 60 మంది పారా మెడికల్ సిబ్బంది టీటీడీ ఏర్పాటు చేసింది. అత్యవసర వైద్య సేవలు అందించేందుకు 14 అంబులెన్స్ లు కూడా టీటీడీ ఏర్పాటు చేసింది.





# తిరుమలలో బ్రహ్మోత్సవాలు.. భక్తులు పాటించాల్సిన నిబంధనలు ఇవే..

తిరుమలలో శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉన్నందున పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ ఏల్. సుబ్బరాయుడు వీడియో సందేశం ద్వారా ప్రజలకు పలు కీలక సూచనలు చేశారు . బ్రహ్మోత్సవాల సమయంలో తిరుమలలో పాటించాల్సిన నియమ నిబంధనలను తెలియజేశారు. దసరా సెలవులు కావడంతో తిరుపతికి భక్తుల తాకిడి అధికంగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. శ్రీవారి దర్శనం, వాహన సేవలు సజావుగా సాగేందుకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్టు జిల్లా ఎస్పీ తెలిపారు. అలిపిరి నుంచి తిరుమల వరకు భద్రతా చర్యలు పటిష్టం చేశామని, చిన్నారుల రక్షణ కోసం చైల్డ్ ట్యాగింగ్ సిస్టం అమలు చేస్తున్నామని తెలిపారు. భక్తులు తక్కువ లగేజీతో తిరుమలకు రావాలని, క్యూ పద్ధతిని తప్పనిసరిగా పాటించాలని, వాహన సేవ సమయంలో చిల్లర నాణేలు విసరరాదని సూచించారు. వాహనాలను నిర్దేశిత పార్కింగ్ ప్రదేశాల్లో మాత్రమే నిలపాలని, ట్రాఫిక్ రద్దీ తగ్గించేందుకు ఆర్టీసీ లేదా టీటీడీ బస్సులను వినియోగించాలని పేర్కొన్నారు మత్తు పదార్థాలు, మద్యం తీసుకొని తిరుమలకు వస్తే కఠిన చర్యలు తప్పవని, ఘాట్ రోడ్లలో ర్యాష్ డ్రైవింగ్ నిషేదమని జిల్లా ఎస్పీ తెలిపారు . గ్యాలరీల్లో కూర్చుని ఇతరులకు ఇబ్బంది కలిగించకుండా శ్రీవారి సేవలను తిలకించాలని, ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే 112 నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. అలాగే సోషల్ మీడియాను బాధ్యతగా వాడుకోవాలని, టీటీడీ గురించి నిరాధార ఆరోపణలు, అసభ్య వ్యాఖ్యలు చేయకూడదని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.

# జీవీఎంసీ పరిధిలో గ్రామాల సమస్యలపై ఎమ్మెల్యేల ప్రశ్నలు

అమరావతి, సెప్టెంబర్ 24: ఏపీ అసెంబ్లీ సమావేశాలు (%ూా ూాంవఎశ్రీఎ ూవంంఱశీఅ%) కొనసాగుతున్నాయి. ప్రశ్నోత్తరాల్లో భాగంగా జీవీఎంసీ రహదారి విస్తరణ, మురుగునీటి పారుదల వ్యవస్థపై ఎమ్మెల్యే కొనతాల రామకృష్ణ (%మీూా ఖశీఅఖ్శ్రీఖ ఝఝఎతీఅంష్ట్రఅఖ%) ప్రశ్నించారు. జీవీఎంసీలో విలీనం అయిన గ్రామాల్లో సరైన మౌళిక సదుపాయాలు లేవన్నారు. రోడ్లు, డ్రైనేజీ కనెక్టివిటీకి సమగ్రమయిన ప్రణాళిక రూపొందించాలని కోరారు. అనకాపల్లి జోన్‌కు 300 కాలేజీలు ఉన్నాయని.. మున్సిపాలిటీలు ప్రతిచోట ఊరు బయట ఉంటుందని సభ దృష్టికి తీసుకొచ్చారు. అనకాపల్లిలో మున్సిపల్ ఆఫీసులోనే డంపింగ్ యార్డు ఉందని దాన్ని మార్చాలని అన్నారు. మున్సిపల్ ఆఫీసు ఊరు మధ్యలో ఉంటుంది గనుక అక్కడ కమర్షియల్ కాంప్లెక్స్ , మున్సిపల్ ఆఫీసు ఏర్పాటు చేయాలని కోరారు.

కావాలంటే వాటిని పీపీపీ కింద నిర్మించినా సరిపోతుంది అభిప్రాయపడ్డారు. జోనల్ కమిషనర్‌లకు అధికారం ఇవ్వాలని.. వారికి శాంక్షనింగ్ అథారిటీ ఇస్తే పనులు ముందుకు వెళతాయని చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి తరువాత మంత్రి నారాయణనే ఎక్కువ కష్టపడుతున్నారని అన్నారు. అనకాపల్లిలో ఆల్టర్‌నేటివ్ స్థలాలు చూపించామని.. అధికారులు అంగీకరిస్తే మార్చొచ్చని ఎమ్మెల్యే కొనతాల రామకృష్ణ వెల్లడించారు.ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు మాట్లాడుతూ.. టీడీఆర్ విషయంలో వేసిన విజిలెన్స్ ఎంక్వైరీ ఎంత వరకూ వచ్చిందని అడిగారు. వేకెంట్ ల్యాండ్ టాక్స్ వసూలు చేయకుండా బిల్డింగ్ ప్లాన్‌లు ఇచ్చి ఆక్యుపెన్సీ సర్టిఫికెట్‌లు ఇచ్చారన్నారు. వీరిపై ఏం చర్యలు తీసుకుంటారు చెప్పాలన్నారు. కేంద్రం, జీవీఎంసీ నిధులతో విశాఖకు తాగునీరు అవసరాలు ఎలా తీర్చుతారని ప్రశ్నించారు. డీఆర్సీ మిటీంగ్‌లో 2019-24 మధ్య అసలు విశాఖలో శానిటేషన్‌ను పట్టించుకోలేదని సభ దృష్టికి తీసుకొచ్చారు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ.

నగరాలకు రోడ్ల విస్తరణకు ఇచ్చినదే టీడీఆర్ అని... ఇప్పుడు దాన్ని మొత్తాన్ని దెబ్బతీశారని అన్నారు ఎమ్మెల్యే గుణబాబు. గత పాలకులు చేసిన దాన్ని సరిచేయడానికి ఇప్పటికే సంవత్సరం అయ్యిందని వెల్లడించారు. ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఒక కమిటీ ఫాం చేసి అన్ని రెవన్యూ, మున్సిపల్, ఏపిఐఐషి, ఇరిగేషన్‌ల నుంచి ప్రతినిధులు ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. విశాఖకు ఎంత వాటర్ వస్తున్నాయి... ఎంత సప్లై అవుతుందో చూడాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.



# సినిమా



## ఇండస్ట్రీని అల్లాడించిన విలన్.. 4 సంవత్సరాల్లో 750 ఇంజక్షన్స్..

ఒకప్పుడు సౌత్ ఇండస్ట్రీలో విలన్ పాత్రలకు అతడు కేరాఫ్ అడ్రస్. తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ భాషలలో అనేక చిత్రాల్లో విలన్ పాత్రలు పోషించి తన నటనతో ఇండస్ట్రీలో ముద్ర వేశారు. మెగాస్టార్ చిరంజీవి, బాలకృష్ణ, మోహన్ బాబు, రజినీకాంత్ వంటి స్టార్ హీరోల సినిమాల్లో విలన్ పాత్రలు పోషించి ఫేమస్ అయ్యాడు. ఆ తర్వాత కొన్నాళ్లకు సినిమాలకు దూరమయ్యాడు. కెరీర్ మంచి ఫాంలో ఉండగానే సినిమాలకు దూరమయ్యారు. సంవత్సరాల తరబడి మద్యపానానికి బానిసైన ఆయన ఆరోగ్యం దెబ్బతింది. సినిమాల్లో యాక్షన్, బెదిరింపులకు ఒకప్పుడు పేరుగాంచిన, హిందీ సినిమాల్లో కూడా తనదైన ముద్ర వేసిన వ్యక్తి కొన్ని సంవత్సరాలుగా డయాలసిస్ ద్వారా జీవిస్తున్నాడు. అతడి రెండు కిడ్నీలు పాడయ్యాయి. అతడు పేరు పొన్నంబలం.పొన్నంబలం తెలుగు సినీప్రియులకు ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేని పేరు. 90'%o% లలో అనేక చిత్రాల్లో నటించి మెప్పించాడు. రజనీకాంత్, కమల్ హాసన్, విజయ్, అజిత్, శరత్ కుమార్, సత్యరాజ్ వంటి స్టార్ హీరోల సినిమాల్లో కనిపించాడు. స్టంట్‌మ్యాన్‌గా కెరీర్ ప్రారంభించ అనేక చిత్రాల్లో కనిపించాడు. అయితే చాలా కాలం క్రితం అతడి ఆరోగ్యం దెబ్బతింది. మద్యపాన వ్యసనం అతడి ప్రాణాలకు ముప్పుగా మారింది. 2021 నుంచి అతడు డయాలసిస్ చేయించుకుంటున్నాడు. డయాలసిస్ ప్రపంచంలోనే అత్యంత క్రూరమైన శిక్ష అని పొన్నంబలం ఇటీవలి ఇంటర్వ్యూలో అన్నారు. నాలుగు సంవత్సరాల్లో ఒకే చోట దాదాపు 750 ఇంజెక్షన్స్ చేయించుకున్నానని.. ఇప్పటివరకు సరిగ్గా పూర్తి భోజనం చేయలేదని అన్నారు. చికిత్స కోసం లక్షలు ఖర్చు చేయాల్సి వచ్చిందని.. తనకు మెగాస్టార్ చిరంజీవి, ధనుష్, శరత్ కుమార్, అర్జున్ ఎంతో సాయం అందించారని గతంలో ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చాడు. పొన్నంబలం చివరగా 2022లో కాటేరి సినిమాలో నటించారు.





## పైసా ఖర్చు లేకుండా గుండెను కాపాడుకోండి.. ఇవి తింటే చాలు హార్ట్ సేఫ్.

ఈ ఆధునిక యుగంలో మారుతున్న జీవనశైలి కారణంగా గుండె జబ్బులు గణనీయంగా పెరిగిపోయాయి. గుండెకు సంబంధించిన సమస్యలు చిన్న వయసులోనే వస్తున్నాయి. దీనికి ప్రధాన కారణం మన ఆహారపు అలవాట్లు, శరీరానికి సరైన శ్రమ లేకపోవడం. అందుకే గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి పోషకాహారం తీసుకోవడం చాలా ముఖ్యం. గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పండ్లు చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. కొన్ని పండ్లను రోజూ తీసుకోవడం వల్ల గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చు. గుండె ఆరోగ్యానికి మేలు చేసే ఐదు ముఖ్యమైన పండ్లు గురించి నిపుణులు ఏం చెబుతున్నారో చూద్దాం.

బెర్రీలుజి

బెర్రీలు యాంటీఆక్సిడెంట్లకు నిలయం. వీటిలో ఉండే ఆంథోసైనిన్స్ శరీరంలో మంటను తగ్గించి, చెడు కొలెస్ట్రాల్ (%బాణా%) ఆక్సీకరణను అడ్డుకుంటాయి. ఈ చర్య వల్ల ధమనుల్లో ఫలకం ఏర్పడటం తగ్గుతుంది. ఫలితంగా గుండెపోటు, స్ట్రోక్ వచ్చే అవకాశాలు తగ్గుతాయి. బెర్రీలలో ఫైబర్, విటమిన్ సి కూడా పుష్కలంగా ఉ ంటాయి. ఇవి గుండె ఆరోగ్యానికి చాలా మంచివి.

అరటిపండు

అరటిపండ్లు పొటాషియంకు అద్భుతమైన వనరు. ఇవి శరీరంలో సోడియం స్థాయిలను సమతుల్యం చేసి, రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. అధిక రక్తపోటు గుండె జబ్బులకు ప్రధాన కారణం. అరటిపండ్లలోని ఫైబర్, మెగ్నీషియం కూడా గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి.

దానిమ్మజి

దానిమ్మలో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ధమనుల గోడలు గట్టిపడకుండా నివారిస్తాయి. రక్త ప్రవాహాన్ని మెరుగుపరుస్తాయి. దానిమ్మ రసాన్ని తరచూ తాగడం వల్ల ధమనుల్లో ఫలకం ఏర్పడటం తగ్గి రక్తపోటు నియంత్రణలో ఉంటుంది.

కివిజి

కివిలో విటమిన్ సి, విటమిన్ కె, పొటాషియం, ఫైబర్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. కివి శరీరంలో మంటను తగ్గించి, గుండె జబ్బుల ప్రమాదాన్ని నివారిస్తుంది. దీనిలోని ఫైబర్ కొలెస్ట్రాల్ శోషణను తగ్గించి గుండెను రక్షిస్తుంది.

అవకాడో

అవకాడోలు ఆరోగ్యకరమైన కొవ్వులకు గొప్ప వనరు. వీటిలో ఉండే మోనోశాచురేటెడ్ కొవ్వులు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్ (%ఎణా%) స్థాయిలను పెంచుతాయి. అవకాడోలలో ఉండే పొటాషియం రక్తపోటును నియంత్రిస్తుంది. దీనిలో ఉండే ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు గుండెకు చాలా మేలు చేస్తాయి.

ఈ పండ్లను రోజూ మీ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా గుండెను ఆరోగ్యంగా కాపాడుకోవచ్చు. అయితే ఏదైనా ఆరోగ్య సమస్యలు ఉన్నవారు నిపుణుల సలహా తీసుకోవడం ఉత్తమం.



## ఈ అలవాటు.. మీ మెదడుకు ఆల్కహాల్ కన్నా ఎక్కువ డేంజర్..

మనం ఎంత బిజీగా ఉన్నా, సరైన నిద్ర లేకపోతే అది ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. చాలామంది నిద్రను నిర్లక్ష్యం చేస్తారు. ఈ అలవాటు ఆల్కహాల్ కంటే మెదడుకు ఎక్కువ హాని కలిగిస్తుందని ఒక ప్రముఖ న్యూరోసర్జన్ హెచ్చరించారు. ఆ వివరాలు ఇప్పుడు చూద్దాం.

చెడు నిద్ర మెదడుకు ఎందుకు హానికరమో తెలుసా?

చెడు నిద్ర ప్రభావం ఆల్కహాల్ లా ఉంటుంది. నిద్రలేని రాత్రి తర్వాత మీకు తలనొప్పి, గందరగోళం, తల తిరగడం లాంటివి వస్తాయి. కానీ డాక్టర్ కతకోల్ హెచ్చరిస్తున్న దాని ప్రకారం, చెడు నిద్ర ప్రభావం మెదడుపై చాలా కాలం ఉ ంటుంది. మద్యం మిమ్మల్ని తాత్కాలికంగా మొద్దుబార్చేలా చేస్తుంది. కానీ చెడు నిద్ర మెదడు, శరీరం మీద శాశ్వత ప్రతికూల ప్రభావం చూపుతుంది. దీని వల్ల దృష్టి లోపం, జ్ఞాపకశక్తి లోపం, మానసిక కల్లోలం లాంటి సమస్యలు వస్తాయి.

నిద్ర సమస్యలను ఎలా సరిదిద్దాలి?

ఈ సమస్య నుండి బయటపడటానికి న్యూరోసర్జన్ మూడు మార్గాలను సూచించారు.

ఒకే సమయానికి పడుకోండి: వారాంతాల్లో కూడా ప్రతిరోజు ఒకే సమయానికి పడుకోండి.

7 గంటల నిద్ర తప్పనిసరి: రోజూ కనీసం 7 గంటల నిరంతరాయ నిద్ర పొందండి.

సరైన సమయం: రాత్రి 9 గంటల నుండి ఉదయం 4 గంటల మధ్య కచ్చితంగా నిద్రపోండి.

ఈ చిట్కాలు చాలా సులభం. మీ నిద్ర సమయం, పడుకునే సమయం, మేల్కొనే సమయంపై దృష్టి పెట్టండి. నిద్ర సమయాన్ని స్థిరంగా ఉంచుకోవాలి.

యువతలో నిద్రలేమికి కారణాలు

యువత సరైన నిద్రను నిర్లక్ష్యం చేయడానికి కొన్ని ప్రధాన కారణాలు ఉన్నాయి.

సాంకేతికత వ్యసనం: యువత నిద్రలేమికి ముఖ్య కారణం స్మార్ట్ ఫోన్ల వాడకం. రాత్రి వేళల్లో కూడా సోషల్ మీడియాలో ఎక్కువ సమయం గడపడం, వీడియోలు చూడటం, చాటింగ్ చేయడం లాంటి అలవాట్లు సాధారణం అయ్యాయి. ఫోన్ల నుండి వచ్చే బ్లూ లైట్ మెదడులో నిద్రకు సహాయపడే మెలటోనిన్ ఉత్పత్తిని ప్రభావితం చేస్తుంది. దాని వల్ల నిద్ర పట్టడం కష్టంగా మారుతుంది.

## బంగ్లాపై సరికొత్త చరిత్రకు సిద్ధమైన టీమిండియా ఆల్ రౌండర్.

ఆసియా కప్ సూపర్ ఫోర్‌లో పాకిస్థాన్‌ను ఓడించిన తర్వాత, భారత క్రికెట్ జట్టు ఇప్పుడు బంగ్లాదేశ్‌తో తలపడేందుకు సిద్ధంగా ఉంది. రెండు జట్లు బుధవారం (సెప్టెంబర్ 24) దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో తలపడతాయి. ఈ మ్యాచ్‌లో టీమిండియా గెలిస్తే నేరుగా ఫైనల్‌కు చేరుకుంటుంది. బంగ్లాదేశ్‌తో జరిగే ఈ మ్యాచ్‌లో అందరి దృష్టి హార్దిక్ పాండ్యాపైనే ఉంటుంది. చరిత్ర సృష్టించడానికి అతను మైదానంలోకి దిగనున్నాడు.

సెంచరీకి మూడు అడుగులు దూరంలో హార్దిక్..

స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ అంతర్జాతీయ టీ20ల్లో ఒక ప్రధాన మైలురాయిని చేరుకోవడానికి కేవలం మూడు వికెట్ల దూరంలో ఉన్నాడు. బంగ్లాదేశ్‌పై చరిత్ర సృష్టించాలని అతను లక్ష్యంగా పెట్టుకున్నాడు. అతను మూడు వికెట్లు పడగొట్టగలిగితే 100 వికెట్లు చేరుకుంటాడు. ఈ ఘనత సాధించిన రెండవ భారతీయ ఆటగాడిగా నిలుస్తాడు. ఈ ఘనత సాధించిన ఏకైక ఆటగాడు ఎడమచేతి వాటం ఫాస్ట్ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్. ఈ ఆసియా కప్‌లో ఒమన్‌తో జరిగిన మ్యాచ్‌లో అతను ఈ ఘనత సాధించాడు.

ఆసియా కప్ 2025లో హార్దిక్ ప్రదర్శన..

ఈ ఫార్మాట్‌లో హార్దిక్ పాండ్యా భారత జట్టు తరపున రెండవ అత్యధిక వికెట్లు తీసిన బౌలర్, 118 మ్యాచ్‌ల్లో 26.63 సగటుతో 97 వికెట్లు పడగొట్టాడు. అర్ష్‌దీప్ సింగ్ అగ్రస్థానంలో ఉన్నాడు. హార్దిక్ ఇప్పటివరకు నాలుగు ఆసియా కప్ మ్యాచ్‌ల్లో మూడు వికెట్లు పడగొట్టాడు. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో జరిగిన చివరి సూపర్ 4 మ్యాచ్‌లో, అతను మూడు ఓవర్లలో 29 పరుగులకు 1 వికెట్ తీసుకున్నాడు. ఆఫ్ఘనిస్తాన్ కెప్టెన్




రషీద్ ఖాన్ 103 మ్యాచ్‌ల్లో 13.93 సగటుతో 173 వికెట్లు పడగొట్టి, టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు.

అంతర్జాతీయ టీ20ల్లో భారత్ తరపున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్లు..

అర్ష్‌దీప్ సింగ్ %–% 64 మ్యాచ్‌లు %–% 100 వికెట్లు
హార్దిక్ పాండ్యా %–% 118 మ్యాచ్‌లు %–% 97 వికెట్లు
యుజ్వేంద్ర చాహల్ %–% 80 మ్యాచ్‌లు %–% 96 వికెట్లు
జస్ప్రీత్ బుమ్రా %–% 73 మ్యాచ్‌లు %–% 92 వికెట్లు
భువనేశ్వర్ కుమార్ %–% 87 మ్యాచ్‌లు %–% 90 వికెట్లు

టీమిండియా ఫైనల్‌కు ఎలా చేరుకుంటుంది?

టీమిండియా సమీకరణం చాలా సులభం. బంగ్లాదేశ్ లేదా శ్రీలంకను ఓడించి ఫైనల్‌లో స్థానం సంపాదించుకుంటుంది. రెండు మ్యాచ్‌ల్లోనూ ఓడిపోతే వారు ఇతర జట్లపై ఆధారపడవలసి వస్తుంది. భారత జట్టు ఓడిపోతే, శ్రీలంక ఆశలు సజీవంగానే ఉ ంటాయి. అయితే, ఇది చాలా అసంభవం అనిపిస్తుంది.




Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..